01ATP10F_01ATP10F.qxd 10-09-2024 PM 11:13 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 11 సెప్టెంబర్ 2024 పేజీలు : 04

# చంద్రబాబు లేకుంటే ఎక్కువ ప్రాణ నష్టం చూడాల్సి వచ్చేది

- విజయవాడ వరదల్లో ఆయన కృషి బాధితుల కళ్లల్లో కనిపిస్తోంది - ఉదయం నుంచి రాత్రి వరకు కాలనీల్లో పర్యటించిన రాప్తాడు ఎమ్మెల్యే సునీత
- బాధితులకు నిత్యవసరాలు, కూరగాయాలు పంపిణీ - అధైర్యపడవద్దు.. ప్రభుత్వం ఆదుకుంటుందన్న సునీత




బాధితులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో**

విజయవాడలో వరదల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు లేకుంటే ఎక్కువ ప్రాణ నష్టాన్ని చూడాల్సి వచ్చేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. వరద సహాయక కార్యక్రమాల్లో భాగంగా సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఆమె 61వడివిజన్ బాధ్యతలు తీసుకున్నారు. మంగళశారం ఉదయం నుంచి ఆమె విజయవాడలోని శాంతినగర్‌లో విస్తృతంగా పర్యటించారు. ఐఏఎస్ అధికారి సూర్యతేజ, పలువురు మున్సిపల్ కమిషనర్లు, కార్పొరేటర్ అభ్యర్థి ఉదయశ్రీ, టిడిపి నాయకులు ఎమ్మెల్యే సునీత వెంటవచ్చారు. సాయంత్రంజరిగిన పర్యటనలో మాజీ మంత్రి పీతల సుజాత, అనంతపురం జాయింట్ కలెక్టర్ శివనారాయణ్‌శర్మ, ఆలపాటిరాజా, ఎమ్మెల్యే, శ్రణ్‌కుమార్‌లు కలిసి పలు కాలనీల్లో పర్యటించారు. అక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిభిరాలను పరిశీలించారు. ఈ పర్యటనలో ఏ ఇంట చూసినా కన్నీరే కనిపించింది. ప్రతి ఇంటి ముందు నీటితో తడిచిన, బురద మయమైన వస్తువులే కనిపించాయి. ఇంట్లో ఉన్న ఆధార్‌కార్డు మొదలు మొత్తం సర్వం కోల్పోయామని బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ల నుంచి సంపాదించుకున్న డబ్బు, డాక్యుమెంట్లు, ఇతర వస్తువులన్నీ నీళ్లపాలయ్యాయని కన్నీరు పెట్టుకున్నారు. బాధితుల ఆవేదన చూసి పరిటాల సునీత చలించిపోయారు. ఆ తర్వాత ఉదయంనుంచి రాత్రి వరకు పలు కాలనీల్లో పర్యటిస్తూ బాధజతులకు నిత్యావసరాలు, కూరగాయలు ఇతర వస్తువుల్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. బాధితుల ఆవేదన చూస్తుంటే.. చాలా బాధగా ఉందన్నారు. వారు సర్వం కోల్పోయి, సాయం కోసం చూస్తున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో 10 రోజుల నుంచి చంద్రబాబు రేయింబవళ్లు బాధజతులకు అండగా నిలిచారన్నారు. ఎవరు చూసినా వారి కష్టం చెప్పడంతోపాటు చంద్రబాబు సాయం గురించి మాట్లాడుతున్నారన్నారు. వందేళ్ల క్రితం కూడా చూడని వరదలు వచ్చిన సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపుతో వ్యవహరించకపోయి ఉంటే ఇంకా ఎక్కువ ప్రాణ నష్టం జిగేదన్నారు. ప్రస్తుతం బాధితులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందుతున్నాయన్నారు. బాధితులు ఎక్కువగా వాహనాలు, టివిలు, ఫ్రిడ్జిలు వంటి వాటిని నష్టపోయారన్నారు. వాటిని రిపేరి చేయించేబాధ్యత కూడాప్రభుత్వం తీసుకుంటుందన్నారు. మరోవైపు కాలనీల్లోనూ, ఇళ్లల్లో బురద చేరిపోయిందని, వాటిని ఫైర్ ఇంజన్ల ద్వారా శుభ్రం చేస్తున్నామని, ఇది ఇవాళ రేపు కొనసాగుతుందన్నారు. రెండు మూడు రోజుల్లో సాధారణ పరిస్థితి వస్తుందని, అప్పుడు నష్టాన్ని పూర్తిస్థాయిలో అంచనా వేస్తామన్నారు. ఎక్కువగా ఇళ్ల, ఆధార్‌కార్డులు, రేషన్‌కార్డులు, ఇతర ఆస్తుల డాక్యుమెంట్లు కోల్పోయారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని సునీత అన్నారు. బాధితులు పూర్తి స్థాయిలో కోలుకొని, పునఃస్థితికి వచ్చే వరకు మేము అండగా ఉంటామని సునీత అన్నారు.

## వరద బాధితులకు నెల వేతనం విరాళం

**- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ**



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు చెక్కును అందజేస్తున్న దృశ్యం

**శింగనమల, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

వరద ప్రభావిత ప్రాంతంలో నిరాశ్రయులైన వరద బాధితులకు సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సొంత ట్రస్టు నారాయణస్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతులు మీదుగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అంతేకాకుండా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఒక నెల జీతాన్ని, వారి తండ్రి రవి కుమార్ ఒక నెల పెన్షన్ చెక్కును విరాళంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి రాష్ట్ర ఐటి మంత్రి నారా లోకేష్‌కు అందజేశారు. అనంతరం వరద కాలనీలో జెసిబి సహాయంతో బురదలో నడుచుకుంటూ ఇంటి ఇంటికి వెళ్లి సరుకులను పంపిణీ చేశారు. అక్కడ గ్రామస్తులతో మాట్లాడి వారి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. దాదాపు వెయ్యి కుటుంబాలకు నిత్యావసరసరుకులు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్ని విధాలా ఆదుకుంటారని ఎమ్మెల్యే అన్నారు.



నారాలోకేష్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

## సరిత హత్యకేసు 3 రోజుల్లో ఛేదింపు

- ఒకరి అరెస్టు..హత్యకు ఉపయోగించిన కొడవలి, బైకు, 2 సెల్‌ఫోన్లు స్వాధీనం
- జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలమేరకు రంగంలోకి ప్రత్యేక బృందాలు
- మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించిన ఇటుకలపల్లి సిఐ



నిందితుని నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులు

**అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త ప్రతినిధి**

ఆత్మకూరు పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన సరిత హత్య కేసును పోలీసులు మూడు రోజుల్లో ఛేదించారు.నింధితుడిని అరెస్టు చేశారు. హత్యకు ఉపయోగించిన కొడవలి, బైకు, 2 సెల్‌ఫోన్లు స్వాదీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ఇటుకలపల్లి సిఐ హేమంత్‌కుమార్ మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. గుమ్మఘట్ట మండలం జె.వెంకటంపల్లికి చెందిన తిప్పేస్వామిని మంగళవారం అరెస్టు చేశామని సిఐ చెప్పారు. మూడురోజుల కిందట ఆత్మకూరు పోలీసుస్టేషన్‌పరిధిలోని టోల్ ప్లాజా సమీపంలోని పొలాల్లో సరిత హత్యకు గురైన విషయం తెలిసిందే. ప్రస్తుతం అరెస్టు అయిన నింధితుడే ఈ హత్యకు పాల్పడ్డాడన్నారు. ఇతను ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తూ జీవిస్తున్నాడు. వివాహం కూడా అయ్యింది. అయితే ఇతనికి గుమ్మఘట్ట మండలం శిరిగెదొడ్డికిచెందిన సరితతో పరిచయంఉంది. సరిత అనంతపురంలో ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ స్థానిక ఆదిమూర్తి నగర్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటోంది. తరుచూ సరితను ప్రేమించమని ఫోన్ ద్వారా అడగడం, అందుకు నిరాకరించడంతో ఆ అమ్మాయిపై కసి పెంచుకున్నాడు. ఈ నెల 7వ తేది స్వగ్రామం నుంచి అనంతపురం బయల్దేరిన సరితను ఆత్మకూరు వద్ద బలవంతంగా దింపుకుని తన బైకులో ఆత్మకూరు పోలీసుస్టేషన్ పరిధిలోని టోల్‌ప్లాజా సమీపంలోని పొలాల్లోకి తీసుకెళ్లాడు. అక్కడ కూడా మరోసారి తనను ప్రేమించమని అడిగాడు. అందుకు నిరాకరించడంతో అదే అదునుగా భావించి వెంట తెచ్చుకున్న వేట కొడవలితో నరికి చంపి పరారయ్యాడు. అమ్మాయి హత్య కేసును తీవ్రంగా పరిగణించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఇటుకలపల్లి సిఐ హేమంత్‌కుమార్ ఆధ్వర్యంలో 2 ప్రత్యేక బృందాలుగా రంగంలోకి దింపారు. పక్కా రాబడిన సమాచారంతో సిఐ హేమంత్‌కుమార్ ఆధ్వర ్యంలో ఈ రోజు మధ్యాహ్నం గుమ్మఘట్ట మండలం బేలోడు సమీపంలో తిప్పేస్వామిని అరెస్టు చేశారు. సిఐతోపాటు కేసు ఛేదింపునకు కృషి చేసిన సిబ్బంది అనిల్, హతిక్, నల్లప్ప తదితరులను జిల్లా ఎస్పీ అభినందించారు.

# సాధనలో చెమటోడ్చిన ఆటగాళ్ళు

- 12వ నుంచి రెండు మైదానాల్లో టోర్నమెంట్
- ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంచో ఫెర్రర్



క్రికెట్ ప్లేయర్లతో మాట్లాడుతున్న మాంచో ఫెర్రర్



ప్రాక్టీస్ చేస్తున్న క్రికెటర్లు

**అనంతపురం క్లాక్‌టవర్,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త:**

దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ కోసం ఇండియా ఏ,బి,సి,డి టీమ్ సభ్యులు జోరుగా సాధన కొనసాగించారు.మంగళవారం స్థానిక ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో ఇండియా ఏ జట్టుకు చెందిన మయా ంక్ అగర్వాల్,రియాన్ పరాగ్,ఎస్.కె.రషీద్,తిలక్ వర్మ,శివందేబేతో పాటు మిగతా సభ్యులు ఇండియా బి జట్టుకు చెందిన అభిమన్యూ ఈశ్వరన్,రింకూ సింగ్,నవతీప్ సైనీ,వాషింట్టన్ సుందర్,ముఖేష్ తదితరులతో పాటుఇండియా సి,డి జట్టుకు చెందిన ఈటగాళ్ళు ప్రాక్టీస్ చేశారు.మైదానంలో కసరత్తు చేసిన తరువాత నెట్స్‌లో బ్యాటింగ్,బౌలింగ్ చేశారు. ఇర్డీటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంచో ఫెర్రర్ సిబ్బంది తెలయజేశారు. మంగళవారం ఆయన స్టేడియాన్ని పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.ప్రేక్షకులకు ఎలాంటి ఆబ్బందులు రాకుండా చూడాలని అందురు అవసరమైన సహకారం అందించాలని ఆయన పోలీసులకు సూచించారు.మ్యాచ్ ప్రశాంతంగా న్విహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.బీసీసీఐ మేనేజర్ అమిత్‌సిద్ధేశ్వర్,ఏసిఏ మహిళ క్రికెట్ వింగ్ ఆపరేషన్ మేనేజర్ మచ్చా రామలింగారెడ్డి,ఏసీఏ లాజిస్టిక్ మేనేజర్ గౌరీ శంకర్,ఆడ్మిన్ మేనేజర్ ఆదిత్య వర్మ,రాహుల్ తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు.

**12 నుంచి రెండు మైదానాల్లో మ్యాచ్...**

రెండో రౌండ్ పోటీలు ఈ నెల 12 నుంచి 15వ తేది వరకు నిర్వహిస్తారు.టీమ్ ఏ,టీమ్ డి జట్లు ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో ఎ గ్రౌండ్‌లో,అదేవిధంగా టీమ్ బి,టీమ్ సీ జట్లు ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజీలో బీ గ్రౌండ్‌లో మ్యాచ్‌లు నిర్వహించనున్నారు.తరువాత మూడో రౌండ్ పోటీలు ఈ నెల 19వ తేది నుంచి 22వ తేతి వరకు కొనసాగుతున్నాయి.

**ఏర్పాట్లు పరిశీలన**

రెండో రౌండ్ పోటీలు రెండు మైదానాల్లో నిర్వహించనున్న దృష్ట్యా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని

## వరద బాధితులకు ఎమ్మెల్యే దగ్గుపాటి 10 లక్షల సాయం

- ముఖ్యమంత్రి చంద్రబాబుకు చెక్ అందజేసిన ఎమ్మెల్యే
- దగ్గుపాటిని అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

గత 8 రోజులుగా విజయవాడలో వరదలతో అల్లాడుతున్న బాధితులకు తన వంతు సాయంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్దుపాటి ప్రసాద్ 10 లక్షల రూపాయల సాయం అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన స్వయంగా కలిసి చెక్ అందజేశారు. ఇప్పటి విజయవాడలో బాధితులకు సాయం అందిస్తున్న దగ్గుపాటి కలెక్టరేట్‌లో ఉన్న చంద్రబాబును కలిశారు. బాధితులకు 10 లక్షల రూపాయలు సాయం చేయడంపై ఎమ్మెల్యే దగ్గుపాటిని చంద్రబాబు అభినందించారు. అలాగే ప్రస్తుతం బాధజతులకు అందిస్తున్న సహాయ సాకారాలను మరింత ముమ్మరం చేయాలని అదేశించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ.. అర్బన్ నియోజకవర్గం నుంచి వివిధ వర్గాల వారు పెద్ద ఎత్తున సాయం అందిస్తున్నారని వివరించారు. తమ బృందం కూడా రెండు రోజులుగా విజయవాడలోనే ఉన్నట్లు తెలిపారు. అనంతపురం నగరంలో వ్యాపార ఇతర వర్గాల వారు బాధితులకు సాయం చేసేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

# దిక్కూ మొక్కూ లేని ఉరవకొండ గవిమఠ సంస్థానం..!

- ఏప్రిల్ నుండి వరుస సెలవులు పెట్టుకొంటూ వస్తున్న సహాయ కమీషనర్ - కర్టాటకలోని టుంకూరు శాఖా మఠానికి పరిమితమైన మఠం పీఠాధిపతి - కుట్రలు, కుతంత్రాలు కారణంగా అధికారానికి దూరంగా ఉత్తరాధికారి - జిల్లా ఏసీకు ఇంచార్జ్ బాధ్యతలిచ్చినా మఠం వైపు కన్నెత్తి చూడని దైన్యం - పడకేసిన పాలన, 3 నెలలుగా జీతాలులేక అవస్థలు పడుతున్న ఉద్యోగులు



కార్యాలయంలోని సహాయ కమీషనర్, మేనేజర్ కుర్చీ ఖాళీగా దర్శనమిస్తున్న దృశ్యం



గవిమఠంలోని దేవాదాయశాఖ కార్యాలయం

**ఉరవకొండ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని ప్రసిద్ధ గవిమఠ సంస్థానానికి దిక్కు ముక్కు లేని పరిస్థితులు నెలకొన్నాయి. గవిమఠం, ఆస్థిపాస్తులు, శాఖా మఠాల నిర్వహణ బాధ్యతలను నిర్వహించడానికి మఠంలో దేవాదాయ ధర్మాదాయశాఖ సహాయ కమీషనర్/మేనేజర్ కార్యాలయం ఉండగా ఇక్కడ కమీషనర్/మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న అధికారిణి కె.చిట్టెమ్మ గత ఏప్రిల్ నెలల నుండి వరుసగా మెడికల్ లీవ్ పెడుతూ వస్తుండటం, పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి కర్నాటకలోని టుంకూరు శాఖా మఠానికే పరిమితమవ్వడం, ఉత్తరాధికారి జగద్గురు డా॥కరిబసవరాజేంద్రస్వామి అందుబాటులో ఉన్నా కుట్రలు, కుతంత్రాలతో ఆయన్ను అధికారానికి దూరం చేయడంతో ఈ దుస్థితి నెలకొంది. ఇంచార్జ్ సహాయ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన దేవాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ కె.ఆదిశేషనాయుడు మఠం వైపు కన్నెత్తి చూడకపోవడంతో పాలన పడకేయగా జీతాలు అందక గడిచిన మూడు నెలలుగా రెగ్యూలర్‌తోపాటు కాంట్రాక్టు ఉద్యోగులు, అర్చకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వివరాల్లోకి వెళితే...

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందిన ఉరవకొండ ఎట్టణంలో మహిమాన్వితులు కర్తృ జగద్గురు కరిబసరాజేంద్రస్వామి ద్వారా నెలకొల్పబడిన గవిమఠ సంస్థానానికి మూడు రాష్ట్రాల పరిధిలో 770కు పైగా శాఖా మఠాలు, వేలాది ఎకరాల భూములు, వందలు వేల కోట్ల రూపాయలు విలువచేసే ఆస్థిపాస్తులు ఉన్నాయి. మఠానికి 8వ పీఠాధిపతిగా జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి ఉండగా ఆయన గత కొన్ని సంవత్సరాలుగా కేవలం బ్రహ్మోత్సవాల సమయంలో మాత్రమే రెండు మూడు రోజులు మఠానికి రావడం వెళ్లడం జరుగుతోంది. మిగిలిన రోజుల్లో ఆయన కర్నాటకలోని టుంకూరు శాఖామఠంలో ఉంటున్నారు. ఉత్తరాధికారిగా డాక్టర్ జగద్గురు కరిబసవరాజేంద్రస్వామి ఉండగా ఆయన మఠంలోనే ఉంటున్నా కొందరి రాజకీయాలు, కుట్రలు, కుతంత్రాల కారణంగా మఠం అధికారిక వ్యవహారాల్లో ఎలాంటి భాగస్వామ్యం లేకుండా, కనీసం గౌరవ వేతనానికి కూడా దూరం చేయడంతో తనవంతు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ కాలం వెల్లబచ్చుతున్నారు. గవిమఠం, భూములు, ఆస్థిపాస్తులకు సుప్రీంగా దేవాదాయశాఖ సహాయ కమీషనర్/మేనేజరే బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్నారు. మఠానికి 2022 జనవరి 17న సహాయ కమీషనర్/మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన సీనియర్ అధికారి కె.చిట్టెమ్మ పాలనపై పట్టు సాధించి దుబారా ఖర్చులను తగ్గించి మఠానికి ఆదాయాన్ని పెంచగలిగారు. ఇదంత బాగానే ఉండగా ఆమె ఈ ఏడాది ఏప్రిల్ 23వ తేదీ నుండి ఇప్పటి వరకు నెల, పక్షం రోజులకు ఒకసారి అన్నట్లు మెడికల్ లీవ్ పెట్టుకుంటూ వెళుతుండటంతో పాలన అస్తవ్యస్థంగా మారింది.

తొలుత ఏప్రిల్‌లో నెల రోజులు సెలవు పెట్టిన సహాయ కమీషనర్ జూన్ 24న విధుల్లో చేరి కొన్ని రోజులు విధులు నిర్వహించి మళ్లీ నెల రోజులు సెలవు పెట్టారు. ఆమె వరుస సెలవులు ఈనెల 14తో ముగియనున్నాయి. దీంతో ఆయన స్థానంలో దేవాదాయశాఖ ఆర్జేసీ జిల్లా సహాయ కమీషనర్ కె.ఆదిశేషనాయుడుకు పూర్తీ అదనపు బాధ్యతలు అప్పగించగా ఆయన తొలినాళ్లలో ఒకసారి మాత్రమే మఠానికి వచ్చి వెళ్లారుతప్ప గడిచిన మూడు నెలల కాలంగా ఒక్కసారి కూడా మఠంవైపు కన్నెత్తి చూడలేదు. పీఠాధిపతి స్థానికంగా లేక, ఉత్తరాధికారికు అధికారాలు లేక, అన్ని బాధ్యతలు నిర్వహిస్తున్న సహాయ కమీషనర్/మేనేజర్ మెడికల్ లీవ్‌లో ఉండటం, ఇంచార్జ్ సహాయ సహాయ కమీషనర్ మఠం వైపు కన్నెత్తి చూడక పాలన పూర్తీగా పడకేసింది. తత్ఫలితంగా పీఠాధిపతి, ఏజెంటు, కార్యాలయంలో పనిచేసే రెగ్యూలర్ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులతోపాటు మఠం, అనుబంధ మఠాల అర్చకులు గత జూన్, జూలై, ఆగస్టు మూడు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మఠంలో ప్రస్తుతం రెగ్యూలర్ పోస్టుల్లో ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు, ఒక అర్చకుడు, ఇద్దరు అటెండర్లు, ఏజెంటు ఉన్నారు.

నైట్ వాచ్‌మెన్, కంప్యూటర్ ఆపరేటర్‌తోపాటు ఏడుగురు స్వీపర్లు, ఇద్దరు వంట మనుషులు, మరో ముగ్గురు కాంట్రాక్టు అర్చకులు, ఆమిద్యాల, విడపనకల్లు, హావళిగి శాఖా మఠాలకు చెందిన అర్చకులు కాంట్రాక్టు పద్ధతిన విధులు నిర్వహిస్తున్నారు. ఒక్క గెజిటెడ్ ర్యాంక్ కల్గిన సహాయ కమీషనర్‌కు మాత్రమే ట్రెజరీ ద్వారా జీతాలు పడుతుండగా మిగిలిన వారందరికీ మఠం ద్వారానే నెలనెలా జీతాలు ఇవ్వాల్సి ఉంది. దీంతో పరిస్థితి దయనీయంగా మారింది. మఠంలో రెగ్యూలర్ ఉద్యోగుల కంటే కాంట్రాక్టు ఉద్యోగులే నూటికి 80శాతం మంది ఉండటంతో మూడు నెలలుగా జీతాలు అందక వారి పరిస్థితి దయనీయంగా మారింది. దేవాదాయశాఖ ఉన్నతాధికారులు స్పందించి పాలనను గాడిలో పెట్టాల్సిన అవసరం ఉంది.

## సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు

**- నగరంలోని సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని జెఎన్‌టియు వద్ద వున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలో సిటీ స్కాన్, పారా మెడికల్ విభాగం, కంప్యూటర్ గది, వైద్యుల గది, కన్సోల్ గది, సిఎస్ఎస్‌డి, ప్రయోగశాల, రక్తనిధి, పరిపాలన విభాగం, అత్యవసర చికిత్స గది, కాత్‌ల్యాబ్, ఐసియు, కార్డియాలజీ విభాగం, నాడీ శస్త్ర చికిత్స విభాగం, ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్, సెమినార్ హాల్, మూత్ర వ్యాధుల శస్త్ర చికిత్స, జీర్ణకోశ శస్త్ర చికిత్స విభాగం, తదితర అన్ని విభాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రోగుల కుటుంబ సభ్యులతో వైద్యసేవలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. వైద్యసేవలు బాగున్నాయా, తాగునీరు అందిస్తున్నారా, ఏమైనా సమస్యలు వున్నాయా అంటూ అడిగి తెలుసుకోగా వైద్యసేవలు బాగా అందిస్తున్నారని రోగులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన వైద్యసేవలను రోగులకు అందించాలని సూచించారు. రోగుల కుటుంబసభ్యులకు భోజనం ఏర్పాటు చేయాలన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది, నర్సింగ్‌స్టాఫ్ ఖాళీలు వుంటే వారి నియామకానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రికి అవసరమైన మౌలిక సదుపాయాలు త్వరగా వచ్చేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల, సూపర్ స్పెషాలిటీ ఆసుపడ్రి అడ్మినిస్ట్రేషన్‌ను వేరు చేసేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెంటెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, సూపర్‌స్పెషాలిటీ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రమణ్యం, అనస్థీషియా హెచ్ఓడి నవీన్, కార్డియాలజీ ఆర్ఎంఓ సుభాష్‌చంద్ర బోస్, ఎంఎస్ఐడిసి ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్లు, రోగుల కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



వైద్యులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

02ATP27_02ATP27.qxd 10-09-2024 PM 10:47 Page 1



## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి...

**రాయదుర్గం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**

ఈ నెల 14వ తేదీన జాతీయ లోక్ అదాలత్‌ను రాయదుర్గం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణంలో నిర్వహిస్తున్నట్లు జూనియర్ సివిల్ జడ్జి ఎం.రమ్య మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు ఈ నెల 14 వతేదీ ఉదయం 10గంటలకు కోర్టు ఆవరణంలో ఈ జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఈ లోక్‌అదాలత్‌లో రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కోర్టులో పెండింగ్ ఉన్న కేసులు, పెండింగ్ లేని సమస్యల పరిష్కారానికి స్వీకరిస్తున్నామన్నారు. వీటిలో రెవెన్యూ సంబంధిత సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించి అర్హులై ఉండికూడా పథకం ద్వారా లబ్ది పొందని వారు, బ్యాంక్ సంబంధిత, చిట్‌ఫండ్, మున్సిపాలిటి మరియు ఏవైనా కేసులు పరిష్కరించుకోవచ్చున్నారు. కావున ప్రజలు తమ కేసుల పరిష్కరించుకోవడానికి తమ వకీలు ద్వారా కానీ, సంబంధిత పోలీసు స్టేషన్ వారి ద్వారా(క్రిమినల్ కేసులు కొరకు) లేదా నేరుగా మండల న్యాయసేవా సమితి, రాయదుర్గం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు సంప్రదించాలన్నారు. ఈ సదావకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం

**కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**



ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న దృశ్యం

స్థానిక కళ్యాణ దుర్గం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్త్‌లో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన చల్లా కిరణ్‌కుమార్ చౌదరికి మంగళవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రిబాయి, సీనియర్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, నిర్మల, రాజేశ్వరి, పద్మావతి షకీలా ప్రవీణ్ శివన్న రాఘవేంద్ర వెంకటేశ్వర్లు చౌడప్పలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చల్లా రాజశేఖర్ చౌదరి, చల్లా కిషోర్ కుమార్ చౌదరి, వినయ కిరణ్, షలీనా కిషోర్ పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ.. కిరణ్‌కుమార్‌చౌదరి వ్యాయామ ఉపాధ్యాయ వృత్తిలో తనదైన శైలిలో విద్యార్థిని విద్యార్థులలో క్రమశిక్షణ నేర్పుటలో, క్రీడలలో జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయిలలో పిల్లలను ఆయా క్రీడల్లో తీర్చి దిద్దిన విధానమును కొనియాడారు. జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయిలో పిల్లలను ఆయా క్రీడల్లో తీర్చి దిద్దిన విధానమును కొనియాడారు. జిల్లా స్థాయి ఉత్తమ వ్యాయామ ఉ పాధ్యాయుని అవార్డు కాకుండా అవార్డు కూడా పొందాలని ఆకాంక్షించారు.

## వరద బాధితుల కోసం మాస్టారు సాయం

### - ఆగస్టు నెల జీతం 66,245 ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు అందజేత

**శెట్టూరు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**



ఎమ్మెల్యేకు తన నెలజీతాన్ని సాయంగా అందజేస్తున్న బద్దేనాయక్

విజయవాడ వరద బాధితుల కోసం ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ సాయం ఆమోఘం అని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రశంసించారు. మంగళవారం ప్రజా వేదిక వద్ద తమ వంతు సాయం అన్న నినాదంతో స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పిలుపు నివ్వడంతో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్ తన వంతు సాయం అందించేందుకు నిన్నటి రోజు తన నెల జీతం వరద బాధితుల కోసం ప్రకటించారు. ముందుగా నెల జీతం రూ.66,254 చెక్కును ఎమ్మెల్యేకి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ.. మా ప్రాంతం మాస్టారు బద్దేనాయక్ సాయం నేను మరువలేను అని, ఎవరికీ ఏ కష్టం వచ్చినా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో సాయం చేస్తుంటారని, అయితే విజయవాడలో వరద బాధితుల కోసం తన వంతు సాయంగా నేను సాయం చేస్తానని ముందుకొచ్చి సాయం చేయడం చాలా ప్రశంసనీయమన్నారు. అనంతరం బద్దేనాయక్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పిలుపు మేరకు తాను సాయం చేయాలనుకున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సాయి, అబ్దుల్, మహాలింగ తదితరులు హాజరయ్యారు.

## ఆడ కూతురు చదువు అవనికి వెలుగు....డాక్టర్ రమేష్

**రాయదుర్గం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రమేష్

ఆడ కూతురు చదువు అవనికి వెలుగు అని బాలిక విద్య ద్వారా బాల్య వివాహాలను, లింగ వివక్షను పురషాదిత్యాన్ని, అత్యాచారాలను నిర్మూలించవచ్చని వైద్యాధికారి డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని మోడల్‌స్కూల్‌లో బేటి బచావో బేటి పడావు కార్యక్రమంపై బాలికలకు అవగాహన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా బాలికలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు నిర్వహించడం తక్షణ సామాజిక బాధ్యతగా పేర్కొన్నారు. బాల్య వివాహాలను నిర్మూలించడం ద్వారా శిశు మరణాలను నివారించవచ్చని తెలిపారు. ఆరోగ్య విద్య బోధకుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనాధిగా వస్తున్న పితృస్వామ్యాన్ని నివారించేందుకు బాలిక విద్య ఒక్కటి పరిష్కారమని పేర్కొన్నారు. లింగ నిర్ధారణ ద్వారా కడుపులో బిడ్డను అబార్షన్ పేరుతో చంపేయడం అ మానుషమని, బాలికలు చదువుకోవడం ద్వారా సమాజంలో ఆడకూతురుపై ఉన్న వివక్షను తొలగించడం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటేశులు, ఆరోగ్య పరవేక్షకులు శాంతకుమారి, ఆరోగ్య సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టుబడిన వాహనాలకు 11న వేలం

**శెట్టూరు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో పలు కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను ఈ నెల 11న వేలం వేయనున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. పోలీస్‌స్టేషన్ ఆవరణంలో బుధవారం ఉదయం 10 గంటలకు జిల్లా అధికారుల సమక్షంలో ఈ వేలం పాట జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్నవారు రూ.1000 రుసుం చెల్లించి పాల్గొనాలన్నారు.

## 85 జీఓను రద్దు చేయండి...

**గుమ్మఘట్ట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**

జీఓ నెంబర్ 85ను వెంటనే రద్దు చేయాలని గుమ్మఘట్ట వైద్యాధికారి డాక్టర్ రమేష్, సందేశ్ షాలోం, బాలాజీ నాయక్, రాంకిషోర్ నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో డాక్టర్లు డ్యూటీలు నిర్వహిస్తు నల్ల బ్యాడ్జీలతో నిరసనలు తెలియజేశారు.

నల్లబ్యాడ్జిలతో నిరసన తెలుపుతున్న వైద్యాధికారి →



## పరీక్షా కేంద్రం ప్రారంభం...

**డి.హీరేహాళ్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**



విద్యార్థులతో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

మండల పరిధిలోని కల్యం గ్రామంలో ఉన్న బాల మేధావి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో దక్షిణ భారత హిందీ ప్రచార సభ ప్రిన్సిపల్ డాక్టర్. జైనాభి మరియు మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ సాదిక్‌లు మంగళవారం సందర్శించి హిందీ పరీక్ష కేంద్రాన్ని స్కూల్లో ప్రారంభించారు. ఈ పరీక్షా కేంద్రంలో హిందీ పరిచయ్, ప్రాథమిక మరియు మధ్యమిక పరీక్షలకు విద్యార్థులు కట్టుకోవచ్చని తెలిపారు. అదే విధంగా విద్యార్థులకు హిందీ బాష యొక్క విశిష్టత, ప్రాధాన్యత గురించి వాళ్ళ వివరించారు. హిందీ బాషలో మంచి పట్టు సాధించినట్టయితే దేశంలో అనేక ప్రాంతాల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని, అబ్రాడ్ వంటి దేశాలకు వెళ్లడానికి ధైర్యంగా ఉంటుందని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెట్ ఎం.వన్నూరుస్వామి, ప్రధానోపాధ్యాయులు వి.శ్యామల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఎద్దు పొడిచి వృద్దుడు మృతి...

**డి.హీరేహాళ్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**



మృతి చెందిన హనుమంతప్ప...

మండల పరిధిలోని పాతహడగలి గ్రామానికి చెందిన హనుమంతప్ప(70) మంగళవారం మృతి చెందినట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు సోమవారం సాయంకాలం పాతహడగలి గ్రామానికి చెందిన హనుమంతప్ప తన భార్య గంగమ్మ, కూతురు, కొడుకుతో కలిసి వరినాట్లు నాటుతుండగా పొలం గట్టున ఎద్దులను తీసుకొని మేపడానికి వెళ్తుండగా ఎద్దు హనుమంతప్పను ఎద్దు తలతో గుద్ది కాళ్లతో తొక్కడంతో గాయాలు కలిగి బళ్లారిలోని విమ్స్ ఆసుపత్రికి చికిత్సకు తరలించారు. హనుమంతప్ప ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సంఘటనపై మృతుని కుమారుడు బసవరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు. మృతునికి నలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## వరద బాధితులకు ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆర్థిక సాయం...

**కణేకల్లు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**



ఎమ్మెల్యే కాలవకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న ఫర్టిలైజర్ అసోసియేషన్ సభ్యులు

కణేకల్లు మండల వర్టిలైజర్-పేస్టిసైడ్స్ సీడ్స్ అసోసియేషన్ తరుపున విజయవాడ వరద బాధితుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు డిడి రూ.5,0116 రూపాయలను ఫర్టిలైజర్ యజమానులు మంగళవారం రాయదుర్గం శాసనసభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుకు అందించారు. ఈ కార్యక్రమంలో చాంద్‌బాషా, మహేష్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నగర్‌లో అన్నదాన కార్యక్రమం

**కణేకల్లు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**



అన్నదానం చేస్తున్న యువకులు

మండల కేంద్రం ఉరవకొండ రోడ్డు నందు గల శ్రీ వినాయక నగర్ ఆలయంలో ప్రతిష్టించిన వినాయకుని ఉత్సవాల్లో భాగంగా మంగళవారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా స్వామి వారికి ఉదయాన్నే గంగపూజ, పంచామృతాబిషేకం, అష్టోత్తరం, మహా మంగళహారతి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు కేఎం. ఉమేష్, ఎం.దేవప్ప, మాణిక్‌రెడ్డి, గోవిందు, ముక్కన్న, గంగాధర, నాగరాజు, యువకులు పాల్గొన్నారు.

## కేటిఎస్‌లో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం

**రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ శ్రీనివాసులు

పట్టణ సమీపంలోని కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్. శ్రీనివాసులు ప్రసంగిస్తూ ప్రతి మనిషి జీవితంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూ ఉంటారని, అలా సమస్యలు వచ్చినప్పుడు మానసిక దుర్బలత్వానికి లోనై ఆత్మహత్యలు చేసుకోవడం సరికాదన్నారు. ముఖ్యంగా ఆత్మహత్యల విషయంలలో యువత ఎక్కువ శాతం ఉంటరని, సమస్యతో పాటే పరిష్కారం ఉంటుందన్న విషయాన్ని గుర్తించాలన్నారు. అధ్యాపకులు మాట్లాడుతూ భార్య భర్తలు కుటుంబ కలహాలతో ఆత్మహత్యలు చేసుకోవడమే కాకుండా తమ పిల్లలను కూడా హత్య చేస్తూ ఉంటారని, ఇది క్షణికావేశంలో తీసుకునే నిర్ణయమని, హత్య ఆత్మహత్య రెండు సరైనవి కాదని అన్నారు. ప్రతి జీవితం కష్టం నుంచి కష్టానికి సమస్య నుంచి సమస్యకు ప్రయాణమవుతుందని, మధ్యలో అక్కడక్కడా కొద్ది సేపు మాత్రమే సుఖంఉటుందన్న విషయాన్నిగ్రహించాలని, కష్టాలను సమస్యలను ధైర్యంగాస్వీకరించి వాటిని అధికమించడానికి ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. విద్యార్థిని విద్యార్థులు వేదికను పంచుకుంటూ చావాలనుకునే వాళ్ల ఒక్కసారి హాస్పెటల్స్‌కు పోయి మరణానికి దగ్గరగా ఉండి చాలా బాధను అనుభవిస్తున్న వారిని చూడాలని, అప్పుడే మరణం ఎంత భయకరంగా ఉంటుందో అర్థమవుతుందని, అప్పుడు ఆత్మహత్య ఆలోచనలు చేయరని, ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కాదన్న విషయాన్ని అందరూ గ్రహించాలని, తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్.లక్ష్మీనారాయణ, బాబుదేవదాసు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డి.నారాయణ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

**కంబదూరు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

కంబదూరు మండల పరిధిలోని కురాకులపల్లి గ్రామంలో కర్ణాటక మద్యం విక్రయిస్తున్న హరిజన పెద్దన్న అనే వ్యక్తి నుంచి 96 కర్ణాటక మద్యం పాకెట్లను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆంజినేయులు మంగళవారం మీడియా వెల్లడించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. కర్ణాటక మద్యం విక్రయిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్‌ఓ

**బెలుగుప్ప, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**



రికార్డులను తనిఖీ చేస్తున్న డిఎం అండ్ హెచ్‌ఓ ఈబి దేవి



కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనంను పరిశీలిస్తున్న డిఎం అండ్ హెచ్‌ఓ

బెలుగుప్ప మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం డిఎం అండ్ హెచ్‌ఓ ఈబి దేవి ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ.. ఈ తనిఖీ భాగంలో రికార్డులను పరిశీలించి ప్రతి ఒక్కరూ సరైన వేళలకు హాజరు కావాలని వచ్చిన రోగులకు సరైన వైద్యా న్ని అందించాలన్నారు. అందులో భాగంగా ఆల్ట్రో సౌండ్ మిషన్ స్కానింగ్ పరికరాన్ని పరిశీలించి కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రారంభిస్తామని వైద్యులకు తెలియజేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర క్రొ భవనాన్ని పరిశీలించి త్వరలో దానిని ప్రారంభిస్తామని తెలిపారు. గర్బవతులకు అన్ని కాన్పులు ఇక్కడే చేయాలని నర్సులకు, లేడీ డాక్టర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్యాగరాజు, గంగాధర్, డాక్టర్లు కార్తిక్ కుమార్‌రెడ్డి, డా.ప్రియాంక, డాక్టర్ లోకేష్, సూపర్ వైజర్ వెంకటరమణ, ఎంపిహెచ్‌ఈఓ విజయ్‌కుమార్, స్టాఫ్ నర్సు నారాయణమ్మ, నర్సులు వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం

**కంబదూరు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**



నిమజ్జనం నిర్వహిస్తున్న దృశ్యం

కంబదూరులో వినాయక నిమజ్జ నోత్సవం కార్యక్ర మం మంగళవారం ఘనంగా జరిగింది. నాలుగు రోజుల పాటు భక్తుల నుంచి విశేష పూజలు అందుకున్న వినాయ క విగ్రహాలు గంగమ్మ ఒడిలోకి చేరుకున్నాయి. వినాయక నిమజ్జనోత్సవం సందర్బంగా గణపతి బప్పా మోరియా నినాదాలతో యువకులు, ప్రజలు కేరింతలు మధ్య పుర వీధులు కిక్కిరిసాయి. పదుల సంఖ్యలో వినాయక విగ్రహాలు నిమజ్జనానికి తరలి వెళ్లడంతో డిప్యూటీ తహశీల్దార్ నారాయణ స్వామి, ఎస్సై ఆంజినేయులు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఎటువంటి అపశృతి ఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించారు. డప్పులు, మేళ తాళాలు నడుమ పోస్ట్ ఆఫీస్, వైఎస్ఆర్ సర్కిల్ మీదుగా వినాయక విగ్రహాలు చెరువు వైపు తరలి వెళ్లాయి. బారులు తీరిన భక్తులు గణనాథునికి బోలో గణేష్ మహారాజ్ అంటూ వీడ్కోలు పలికారు.

## గుత్తిఆర్ఎస్‌లో పురాతన నాణేల ప్రదర్శన

**గుత్తి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**



నాణేలను విద్యార్థులు తిలకిస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపల్ పరిధిలోని రైల్వేస్టేషన్ సమీపంలో మంగళవారం తాడిపత్రికి చెందిన రాయలసీమ నాణెముల సేకరణ సంఘం ఆధ్వర్యంలో పురాతన నాణెముల ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను రైల్వే డాక్టర్ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్బంగా రైల్వే కార్మికులు, అధికారులు, పట్టణంలోని పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. క్రీస్తు పూర్వం నుండి క్రీస్తు శకం వరకు వినియోగంలో వున్న నాణేలను ప్రదర్శించారు. ఇండో గ్రీకులు, ఇండో ససామియన్, కోటి లింగాల నాణేలు, శాతవాహనులు, ఇక్ష్వాకులు, పల్లవులు, చోళులు, ఉజ్జయిని రాజులు, యునాఫుడ్, విజయనగరసామ్రాజ్య నాణేలు, దేవగిరి రాజులు, ట్రావెన్‌కోర్ సంస్థానం, మియాపూర్ టిప్పుసుల్తాన్, ఈస్ట్ ఇండియా కంపెనీ నాణేలతో పాటు బ్రిటీష్ కాలంలో నాటి ఈస్ట్ ఇండియా నాణేలు, పోర్చుగ్రీసు, తదితర దేశాలకు సంబంధించిన నోట్లు, నాణేలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శన ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. సేకరించిన సంస్థ అధ్యక్షులు నాగరాజరావు, విష్ణుభూషణ్, సదాశివారెడ్డి, రాజేష్‌రెడ్డి, సంజీవులును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో దక్షిణమధ్య రైల్వే మజ్దూర్ యూనియర్ బ్రాంచ్ కార్యదర్శి రామాంజినేయరెడ్డి, రాజేంద్రప్రసాద్‌రెడ్డి, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సేవ్ విజయవాడకు మేముసైతం..

**శెట్టూరు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**



విజయవాడకు నిత్యావసర సరుకులను పంపిస్తున్న దృశ్యం

లక్ష్మంపల్లి గ్రామ పంచాయితీలో శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన నాయకులు చేపట్టిన కార్యక్రమానికి విశేష స్పందన రావడం హర్షణీయమో.. గత కొన్ని రోజులుగా విజయవాడ లో జరుగుతున్న విపత్తు చాలా బాధాకరం.. అందుకు మా వంతు సహాయంగా లక్ష్మంపల్లి పంచాయితీ గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా విరాళాలు ఇవ్వడం జరిగింది. రెండు రోజులు చేపట్టిన ఈ కార్యక్రమంలో 11,230 రూపాయలు విరాళాలుగా సేకరించడం జరిగింది. జనసేన ఇన్‌చార్జ్ బాల్యం రాజేష్ ఆదేశాల మేరకు రూ.11,250 విలువగల 6 బియ్యం పాకెట్లు, 30 మంచి నూనె పాకెట్లు, 5 కెజిల చెక్కెర బాక్స్‌లు, 48 కోల్గేట్ పేస్ట్ ప్యాకెట్స్ కొనివ్వడం జరిగింది. వీటన్నింటిని మన ఎమ్మెల్యే శ్రీ అమిలినేని సురేంద్రబాబుకి ప్రజా వేదికలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఇంత సక్సెస్ చేయడానికి వచ్చినటువంటి ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, ప్రభుకుమార్, రాజగోపాల్, శాంతప్ప, వెంకటేష్, వసూరప్ప, లోకేష్, వంశీ, గ్రామ ప్రజలు సహకరించడం జరిగింది.

## బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి టోర్నీ

### - మీడియాతో ఉపాధ్యక్షులు వెల్లడి

**హిందూపురం టౌన్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

హిందూపురంలో మంగళవారం సాయంత్రం నుండి బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ ప్రారంభమవుతుందని ఏపి బ్యాడ్మింటన్ జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు డిఆర్ వెంకటేష్, షఫీ వెల్లడించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఉదయం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బ్యాడ్మింటన్ క్రీడాకారులు 200 మందికిపైగా టోర్నీలో పాల్గొంటున్నారని తెలిపారు. స్థానిక దండురోడ్డులోని శ్రీపద్మావతి రాందాస్ ఇండోర్ స్టేడియం, మంజునాథ ఇండోర్ స్టేడియంలో ఈ పోటీలు జరుగుతున్నాయని అన్నారు. హిందూపురంలో మొదటిసారిగా రాష్ట్రస్థాయి టోర్నీ జరగడం ఎంతో గర్వకారణమన్నారు. దాదాపు 6 లక్షల రూపాయల సొంత వ్యయంతో డిఆర్ వెంకటేష్, కమిటీ సభ్యులు ఈ టోర్నీని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో గెలుపొందిన వారు త్వరలో హర్యానాలో జరిగే అంతర్‌రాష్ట్ర పోటీలకు ఎంపిక అవుతారన్నారు. క్రీడాకారులు, యువత ఈ పోటీలను వీక్షించే సదవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జెమిని నాగరాజు, కార్యదర్శి జయకుమార్, దాదాఖలందర్, ప్రతాప్, షెక్షావలి, నరేష్, నాగేంద్ర, రామాంజనేయులు, జెమిని నవీన్, మంజునాథరావు, తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురం రోడ్లకు మహర్దశ

### -ఉపాధి పథకం నిధులు రూ.30 కోట్లు విడుదల

**హిందూపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

చాలా ఏళ్ల తరువాత గ్రామీణ ప్రాంత రోడ్లకు మహర్దశ వచ్చింది. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద హిందూపురం నియోజకవర్గంలోని మూడు మండలాలకు గాను 30 కోట్లు నిధులను విడుదల చేస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గుంతలమయమై వాహనచోదకులకు, ప్రజలకు నరకప్రాయమైన రోడ్లకు స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కృషితో మోక్షం లభించిందని హర్షం వ్యక్తమవుతోంది. వివరాలు ఇలా వున్నాయి. హిందూపురం మండలంలోని బసనపల్లి నుండి లయోలా స్కూల్ వరకు 2.4 కిలోమీటర్ల తారురోడ్డు నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరైంది. సంతేబిదనూరుకు 10 లక్షలు, బాలంపల్లి పంచాయతీ పరిధిలో 40 లక్షలు, మలుగూరు పంచాయతీకి 50 లక్షలు, చౌళూరు పంచాయతీకి 50 లక్షలు, గోళ్లాపురంకు 60 లక్షలు కగ్గలుకు 40 లక్షలు, కిరికెర పంచాయతీ పరిధిలో నాలుగు పనులకు 50 లక్షలు, బీరేపల్లికి 20 లక్షలు, బేవనహళ్లిలో ఆరు పనులకు 55 లక్షలు, చలివెందుల పంచాయతీలో నాలుగు పనులకు 80 లక్షలు, పూలకుంటకు 20 లక్షలు, మనేసముద్రంకు 50 లక్షల రూపాయలు, లేపాక్షి మండలం చోళసముద్రం పంచాయతీలో మూడు పనులకు 28 లక్షలు, నాగానపల్లికి 5 లక్షలు, బిసలమానేపల్లికి కోటి, మానేంపల్లికి 10 లక్షలు, వెంకటాపురం, గౌరిగానిపల్లి, తిలక్‌నగర్‌లకు 10 లక్షల చొప్పున, పి.సడ్లపల్లికి 22 లక్షలు, లేపాక్షిలో బిసి కాలనీకి 5 లక్షలు, అదేవిధంగా మండలంలోని ఇతర పంచాయతీలకు నిధులు కేటాయించారు. చిలమత్తూరు మండల కేంద్రంతో పాటు మారుమూల ప్రాంతాలైన చాగలేరు, సోమగట్ట, టేకులోడు, తదితర ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధికి కూడా సమృద్ధిగా నిధులు విడుదల చేయడంపై ప్రజలు, టిడిపి కార్యకర్తల్లో హర్షం వ్యక్తమవుతోంది.

## పట్టణంలో బిజెపి సభ్యత్వ నమోదు

**హిందూపురం టౌన్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

భారతీయ జనతాపార్టీ పట్టణ అధ్యక్షులు కరణం నాగేష్‌బాబు ఆధ్వర్యంలో హిందూపురంలో బిజెపి సభ్యత్వ నమోదు స్థానిక లేపాక్షి రోడ్డులో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్బంగా నాగేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి సారథ్యంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను నిలపడంలో విజయవంతం అయిందని కొనియాడారు. అనూహ్యంగా బిజెపిలోకి ప్రజలు ముఖ్యంగా యువతలో ఆదరణ పెరగడం ఎంతో హర్షనీయమన్నారు. తొలిరోజు 300 మంది సభ్యత్వం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రమేష్‌రెడ్డి, రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా గణేష్ నిమజ్జనోత్సవం

### -వేడుకల్లో పాల్గొన్న రామానందన్

**లేపాక్షి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**



గణేష్ నిమజ్జనం కార్యక్రమాల్లో పాల్గొన్న లేపాక్షి ఆలయ చైర్మన్ రామానందన్

మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం గణేష్ నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని కల్లూరు రాజీవ్‌కాలనీతో పాటు ఉప్పల్ గ్రామాల్లో గణేష్ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి వాహనాలపై వినాయకుని విగ్రహాలను ఉంచి వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు నృత్యాలు చేసూ కేరింతలు కొడుతూ గణేష్ విగ్రహాలను భక్తజన సందోహం మధ్య ఊరేగించడం జరిగింది. ఇందులో భాగంగా బిసలమానేపల్లి పంచాయతీ పరిధిలోని రాజీవ్‌కాలనీలో గణేష్ విగ్రహం ఊరేగింపులో లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ పాల్గొన్నారు. గణేషునుకి రామానందన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినాయకుని విగ్రహాన్ని ట్రాక్టర్‌లో వుంచి ట్రాక్టర్‌ను స్వయంగా రామానందన్ నడిపారు. దీంతో యువకులు మరింత ఉత్సాహంతో కేరింతలు కొడుతూ రాజీవ్‌కాలనీలో గణేష్ విగ్రహ ఊరేగింపు జరిగింది. అనంతరం విగ్రహాన్ని సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్బంగా ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## విజయవాడలో వర్షంలోనూ విధులు నిర్వహిస్తున్న సివిల్ సప్లయిస్ అధికారులు

### - బియ్యం, నిత్యవసరాల లారీలను వరద ప్రాంతాలకు పంపుతున్న వైనం

**ఉరవకొండ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**



వర్షంలోనూ విధులు నిర్వహిస్తున్న సివిల్ సప్లయిస్ అధికారులు

విజయవాడలోని వరద ముంపు బాధితులకు నిత్యవసర సరుకులు సరఫ రాచేయడంలో అనంతపురం జిల్లా సివిల్ సప్లయిస్ అధికారులు నిత్యం తలమున కలవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా నుండి విజయవాడకు వెళ్లిన సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ రమేష్‌రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ వెంకటరామిరెడ్డి, ఉరవకొండ, గుత్తి ఎంఎల్ఎస్ పాయింట్ల ఇంచార్జీలు చంద్రమోహన్‌రావు, బాషా ఈనెల 5వ తేదీనుండి వరదప్రాంతంలో సేవలంది స్తున్నారు. బుడమేరు తదితర ప్రాంత వరద బాధితులకోసం 25కేజీల వంతున సిద్ధంచేసిన బియ్యం, ఇతరత్రా నిత్యవసరాల ప్యాకెట్లను లారీల ద్వారా సరఫరా చేస్తున్నారు. నిత్యం ఉదయం మొదలు రాత్రి పొద్దుపోయే వరకు కూడా విధులు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు.

04ATP10_04ATP10.qxd 10-09-2024 PM 11:12 Page 1



# గత ప్రభుత్వ అసమర్ధత వల్లే విజయవాడ ప్రజలకు ఈ దుస్థితి

## - జగన్‌పై మండిపడ్డ ఎమ్మెల్యే సింధూరరెడ్డి

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : గత వైసిపి ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యం వల్లే విజయవాడ ప్రజలు వరద నీటిలో గడపాల్సిన దుస్థితి ఏర్పడిందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి విమర్శించారు. మండల పరిధిలోని ఉంట్లవారిపల్లిలో మంగళవారం ఉపసర్పంచ్ జిలాజర్ల వెంకటస్వామిరెడ్డి మనుమరాలు జన్మదిన వేడుకల్లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డితో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ....ముఖ్యమంత్రి చంద్రబాబు 75 సంవత్సరాల వయస్సులో కూడా వరద ప్రాంతాల్లో పర్యటించి బాధితులను పరామర్శిం చారన్నారు. ఒక ముఖ్యమంత్రి జేసిబి మీద కూర్చుని వరద ప్రాంతాల్లో పర్యటించి బాధితులను కష్టాలను అడిగితెలుసుకొని వారికి కావాల్సిన సదుపాయాలను త్వరితగతిన అందేలా చర్యలు తీసుకున్నారన్నారు. ప్రజలకు తిండి, మందుల, పాలు, నిత్యావసర సరకులు అందేలా అనునిత్యం అధికారలను అప్రమత్తం చేసుకుంటూ కునుకు లేకుండా పనిచేస్తున్నారన్నారు. బుడమేరు ప్రవాహం వల్ల విజయవాడ నగరంలోని కొన్న ప్రాంతాల్లోని కాలనీలు నీట మునిగి ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రకాశం బ్యారేజీ గేట్లను వైసి పి ఎమ్మెల్సీ తలిశిల రఘురాం బంధువులకు సంబంధించిన బోట్లు ఢీ కొట్టేలా జగన్ కుట్రలు చేయడం ఆయన నీచ రాజకీయాలకు నిదర్శనం అన్నారు. విజయవాడ ప్రజలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాత్రి పగలు అక్కడే ఉండి బాధితులకు అన్ని సౌకర్యాలు అందేలా కృషిచేశారన్నారు. పుట్టపర్తి నియోజవర్గం నుంచి వరద బాధితులను ఆదుకో వడానికి అందరూ ముందుకు రావాలని వారు పిలుపునిచ్చా రు. నియోజకవర్గం నుంచి వరద బాధితులకు తమ వంతు సాయంగా వెయ్యి క్వింటాళ్ల బియ్యం, సరు కులు, దుస్తులు ముఖ్యమంత్రికి అందచేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ జయచంద్ర, మాజీ జడ్పీటిసి పిట్టా ఓబుళరెడ్డి, పీట్ల సుధాకర్, జెరిపిటి అంజినప్ప, టిఎన్‌టియుసి నిజాం, బూదిలి ఓబు ళరెడ్డి, ఎంపీటిసి శ్రీనివాసులు, సర్పంచ్ శంకర్‌రెడ్డి, ఉంట్ల మహే శ్వర్‌రెడ్డి, కుర్లి శివారెడ్డి, జౌళి బాబా, లక్ష్మినారాయణరెడ్డి, బోర్‌వెల్ రమణ, బోర్‌వెల్ ఉంట్ల మదన్‌మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్, సతీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే, మాజీ మంత్రికి స్వాగతం పలుకుతున్న చిన్నారులు

# భారీ వర్షాల వల్ల కలిగిన నష్టాలపై నివేదికలు ఇవ్వాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

భారీ వర్షాల వల్ల కలిగిన నష్టాలపై నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని సంబంధిత శాఖల అధికా రులతో కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాల వల్ల ఆయా శాఖల పరిధిలో జరిగిన నష్టాలను అంచనా వేసి వెంటనే నివేదిక అందించాల న్నారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో కురిసిన వర్షాల వల్ల కలిగిన నష్టంపై సెక్టార్ వైజ్ ఇచ్చిన ఫార్మెట్‌లో నివేదికలు అందచేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశిం చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం వేదిక కార్యక్రమంపై ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు త్వరలో ఒక సమావేశం నిర్వహించ బోతు న్నారని ప్రతిష్టాత్మకంగా అర్జీల పరిష్కారం చేయాలన్నారు. పరిష్కరించిన అర్జీదారులకు ఫోన్ చేసి నాణ్యతగా అర్జీలను పరిష్కరించారా లేదా అనేది తెలుసుకోవాలన్నారు. రీఓపెన్ కేసులను పరిశీలించాలని ఎందుకు రీఓపెన్ అవుతున్నాయని అనే దానిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతిరోజు అరగంట సమయం ప్రజా సమస్యల పరిష్కా రవేదిక అర్జీల పరిష్కారానికి అధికారులు కేటాయించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ జి.రామ కృష్ణారెడ్డి, ఎస్‌డిఓ శిరీష, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డిపిఓ ప్రభాకర్‌రావు, ఆర్‌అండ్‌బి ఎస్‌ఇ ఓబులేరెడ్డి, డిపిఎం ఆనంద్, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎపిఎస్‌పి డిసిఎల్ ఎస్‌ఇ సంపత్‌కుమార్, డిఎస్‌ఓ శోభారాణి, ఎల్‌డిఎం నర్సింగరావు, పిఆర్ ఎస్‌ఇ కెవికెవి ప్రసాద్, ఐసిడిఎస్ పిడి బిఎన్ శ్రీదేవి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ ఎహసాన్ బాషా, హెచ్‌ఎన్ ఎస్ ఎస్ ఎస్‌ఇ దేశేనాయక్, నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ శ్రీహరి, వివిధ శాఖల అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



హాజరైన అధికారులు

# విశాఖ ఉక్కు పరిశ్రమను స్టీల్ ఆథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎస్‌ఎఐఎల్)లో విలీనం చేయాలి - పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేసిన పలు సంఘాల నేతలు

అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

విశాఖ ఉక్కు పరిశ్రమకు సొంత గనులు కేటాయించాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, సిఐటియు నగర కార్యదర్శి వెంకటనారాయణ, ఎఐకెఎంఎస్ రాష్ట్ర నాయకులు ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి ఏసురత్నంలు డిమాండ్ చేశారు. కార్మిక, రైతు సంఘాల రాష్ట్ర పిలుపులో భాగంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని మంగళవారం అనంతపురం క్లాక్ టవర్‌పై ఓవర్ వద్ద రాస్తారోకోలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బిజెపి మూడవసారి అధికారంలోకి వచ్చిన తరు వాత ఉక్కు పరిశ్రమలాంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడా నికి వేగవంతం చేసిందన్నారు. 32 మంది ప్రాణత్యాగంతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను బిజేపి ప్రభుత్వం అడ్డదారిలో చేస్తున్న ప్రైవేటీకరణను నిలుపుదల చయాలన్నారు. ఉక్కు పరిశ్రమను నష్టాలలో నెట్టడానికి ఉత్పత్తి సామర్థ్యం తగ్గించి మరింత నష్టాల్లోకి నెట్టివేస్తున్నా రన్నారు. కార్పోరేట్ కంపెనీలకు ఉక్కు పరిశ్రమను దారాదత్తం చేస్తూ వేలాది మంది కార్మికులను రోడ్డుపాలు చేయడమే బిజెపి లక్ష్యమన్నారు. ఉక్కు పరిశ్రమకు సొంత గనులు కేటాయించి పోరాటాలతో సాధించుకున్న పరిశ్రమను కాపాడుకోవాలన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎస్‌ఎఐఎ ల్)లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం కానివ్వ మని చెప్పిన టిడిపి, జనసేన ఎన్‌డిఎ కూటమి పార్టీలు వారి మాట నిలబెట్టు కోవాలన్నారు. రాష్ట్రంలోని ఎంపిలు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల చేసేలా పార్లమెంట్‌లో పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, సిఐటియు నాయకులు రామిరెడ్డి, ఎఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, నగర అధ్యక్షులు చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షులు రాజు, నాగవేణి, రైతు సంఘం జిల్లా నాయకులు మధు, ఎఐటియుసి నగర నాయకులు హరికృష్ణ, అక్బర్, కృష్ణానాయక్, వెంకటేష్, బా బు, ఎర్రప్ప, అసేన్, గంగా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

# పొట్టను తొలగించి.. మహిళ ప్రాణాలు కాపాడి

## - కిమ్స్ సవేరాలో అరుదైన వైద్య సేవలు

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

కడుపులో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మహిళ పొట్టను తొలగించి ఆమె ప్రాణాలను కాపాడి కిమ్స్ సవేరా వైద్యులు అరుదైన ఆపరేషన్‌ను నిర్వహించారు. కిమ్స్ సవేరా కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో యంత్రాలజిస్ట్ డా.మహ్మద్ షాహిద్ తెలిపిన వివరాల మేరకు శెట్టూరు మండలానికి చెందిన 50 ఏళ్ల గొల్ల చిక్కమ్మ అనే గృహిణి చాలా కాలంగా ఆకలి లేకపోవడం, అన్నం తినకపోవడం, విపరీతమైన గ్యాస్ సమస్య ఉండటంతో చికిత్స నిమిత్తం కిమ్స్ సవేరా వైద్యులను ఆశ్రయించారు. చికిత్స కోసం వచ్చిన సమయంలో ఆమె 30 కిలోల బరువు మాత్రమే ఉన్నారన్నారు. మహిళకు ఎండో స్కోపి, అల్ట్రా సౌంట్ స్కానింగ్, సిటీ స్కాన్ వంటి పరీక్షలు నిర్వహి ంచగా కడుపులో క్యాన్సర్ ఉన్నట్లు గుర్తించామన్నారు. శస్త్రచికిత్స చేసి కడుపు భాగం మొత్తం తొలగి ంచడంతోపాటు లింప్‌నోడ్స్ కూడా శస్త్ర చికిత్స చేసి తీసేశామన్నారు. తొలగించిన భాగాన్ని బయాస్పి పరీక్షకు పంపించగా రెండో దశ క్యాన్సర్ ఆమెకు ఉన్న ట్లు తెలిసిందన్నారు. పూర్తిగా కడుపు భాగాన్ని తొలగించడంతో చిన్న ప్రేగులను ఆహార నాళానికి కలపాల్సి వచ్చింద న్నారు. భవిష్యత్తులో ఆహారం కొద్దికొద్దిగా మాత్రమే తీసుకోవాల్సి ఉంటుందని వారు పేర్కొన్నారు. సహజంగా ఇలాంటి సమస్యలు ప్రపంచ వ్యాప్తంగా 10 లక్షల కొత్త కేసులు వస్తున్నాయని ఆయన వివరించారు. కిమ్స్ సవేరాలో క్యాన్సర్‌కు అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని ఇలాంటి సంక్లిష్టమైన శస్త్ర చికిత్సలు చేయడం చాలా కష్టమన్నారు. పలు విభాగాల వైద్య బృందం సవాలుగా స్వీకరించి విజయ వంతంగా శస్త్ర చికిత్స పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. పెద్ద పెద్ద నగరాల్లో రూ.5 నుంచి 7 లక్షల వంకు ఇలాంటి ఆపరే షన్‌కు వ్యయం అవతుందని అనంత పురం కిమ్స్ సవేరా ఆసుపత్రిలో రూ.1.5 లక్షలకే సర్జరీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. కిమ్స్ సవేరా సిఇఓ శ్రీనివాస్‌ప్రసాద్ మాట్లాడుతూ. మారుతున్న జీవన శైలిలో భాగంగా అన్ని రకాల జబ్బుల కంటే క్యాన్సర్ రెండు మూడు స్థానాల్లో ఉంటోందన్నారు. గతంలో హార్ట్ ఎటాక్ బెంగుళూరు హైద రాబాద్‌కు తీసుకెళ్లాల్సి ఉండగా కిమ్స్ సవేరాలో గుండె జబ్బుల రోగులను రక్షించడానికి అత్యాధునిక వైద్య సేవలు అందుబాటు లోకి తీసుకొచ్చి ఎంతో మంది ప్రాణాలు కాపాడామన్నారు. క్యాన్సర్ కూడా మెరుగైన వైద్య చికిత్సలు అందించి రోగుల ప్రాణాలు కాపడుతున్నామన్నారు. బాధితురాలు గొల్ల చిక్కమ్మ మాట్లాడుతూ..తాము కర్ణాటకలో అనేక ఆసుపత్రులు తిరిగామని, ఎక్కడా మాకు సరైన వైద్యం అందలేదన్నారు. కిమ్స్ సవేరాకు వచ్చిన తర్వాత ఇక్కడ వైద్యులు మంచి వైద్యం అందించి చని పోతాననుకున్న నన్ను బ్రతికించారని, తనకు పున:ర్జన్మ అందించిన వైద్యులకు, ఆసుపత్రి యాజమాన్యానికి ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



బాధితురాలితో కిమ్స్ సవేరా వైద్యులు

# నైపుణ్యాభివృద్ధి సంస్థ, కళాశాల జేకెసి ఆధ్వర్యంలో జాబ్ మేళా

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

నైపుణ్యాభివృద్ధితోనే ఉపాధి అవకాశాలు సాధ్యమవుతాయని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, కళాశాల జేకెసి ఆధ్వర్యంలో మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. డిగ్రీ పట్టాతోపాటు ఉద్యోగాన్ని పొందడం కూడా ఉన్నత విద్య లక్ష్యం అని పేర్కొన్నారు. అందుకే ప్రతి విద్యార్థి భాషపట్ల అవగాహన, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఉద్యోగ ప్రారంభంలో వేతనాలు తక్కువగా ఉంటాయని చాలా మంది అభ్యర్థులు ఉద్యోగాల్లో చేరడం లేదని తెలిపారు. కేవలం జీతాలే కాకుండా పనితత్వాన్ని అలవర్చుకోవాలని, అనుభవం ద్వారా వేతనాల్లో పురోగతి సాధ్యమవుతుందని చెప్పారు. ఈ జాబ్ మేళాలో 16 కంపెనీలు పాలుపంచుకున్నాయని తెలియజేశారు. అనంతరం జిల్లా ఉపాధి అధికారి కళ్యాణి మాట్లాడుతూ.. మెరుగైన ఉపాధి రావాలంటే ప్రతి ఒక్కరు కష్టపడే తత్వాన్ని అలవర్చు కోవాలని సూచించారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి మీ జీవితాలను సరైన మార్గంలో అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాలో 670 మంది పాల్గొనగా 312 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో జేకెసి కోఆర్డినేటర్ వెంకటేషులు పిఆర్‌ఓ సుధాకర్ వివిధ కంపె నీల ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ దివాకర్‌రెడ్డి

# పివికెకె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి 10 ఏళ్ల ఆటానమస్ స్టేటస్

అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త ప్రతినిధి

పివికెకె ఇన్స్‌ట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి ఏకంగా 10 సంవత్సరాల పాటు అటానమస్ స్టేటస్ లభించింది. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ పల్లెకిషోర్ మాట్లాడుతూ.. పివికెకె ఐటి ఇప్పటికే ఎన్‌బిఎ, ఎన్‌ఎఎసి గుర్తింపు పొందింది. ఇది విద్యార్థులు అధ్యాపకుల కృషి ఫలితం. ఈ గొప్ప విజయానికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

భవిష్యత్తులో విశ్వవి ద్యాలయ స్థాయికి కూడా ఎదగడానికి కృషిచేస్తున్నామని తెలిపారు. ఇక విద్యార్థులు, స్టాఫ్‌కి పల్లె కిశోర్ కొన్ని విలువైన సూచనలు కూడా చేశారు. విద్యార్థులు తమ అధ్యయనంలో నైపుణ్యాల పెంపు, పరిశోధన రంగంలో భాగస్వామ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, చదువుతోపాటు వ్యక్తి గత ఎదుగుదల, సృజనాత్మకతకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. చైర్మన్ పల్లె కిశోర్ కళాశాల భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికల గురించి మా ట్లాడుతూ.. రాబోయే సంవత్సరాల్లో పివికెకె ఐటి మరింత గొప్ప మరింత విద్యా సంస్థగా ఎదగడం, పరిశోధన కేంద్రాల స్థాపన, పరిశ్రమలతో భాగస్వా మ్యాలు, కొత్త కోర్సుల ఆవి ష్కరణలతో విద్యార్థులకు మెరు గైన అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో కళాశాల కరస్పాండెంట్ డా.పల్లె రఘు నాథరెడ్డి, కోశాధికారి పల్లె సిం ధూర, కేరళ మాజీ డిజిపి శంకర్‌రెడ్డి, ప్రత్యేకాధికారి ప్రొఫెసర్ శ్రీనివాసులురెడ్డి, యాజ మాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, కళాశాల ప్రన్సిపాల్ బండి రమేష్‌బాబు, ఏఓ డా.మనోహర్‌రెడ్డి, డిప్లమా ప్రిన్సిపాల్ డా.వైభవ్, బాలాజీ పిజి కళాశాల ప్రిన్సిపాళ్లు డా.సుబ్బారావు, డా.మన్మదేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సంబరాలు చేసుకుంటున్న కళాశాల ప్రతినిధులు, సిబ్బంది

# మాతృ, శిశు మరణాలు అరికట్టాలి - డిఎం అండ్ హెచ్‌ఓ ఈబి దేవి

అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబి దేవి అధ్యక్షతన ఆగస్టు మాసంలో జిల్లాలో జరిగిన 2 మాతృమరణాలు, 25 శిశు మరణాలకు గాను 2 మాతృ మరణాలు, 6 శిశు మరణాలను ర్యాండమ్‌గా మరణాలు జరగడానికి గల కారణాలను ఆ ప్రాంత డాక్టర్స్, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్‌ఓ మాట్లాడుతూ.. మాతృ మరణాలు శిశు మరణాలు నివారించాలని, ముఖ్యంగా శిశు మరణం కానీ మాతృ మరణం కానీ జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనాయి మరణానికి గల కారణాలు తెలుసుకొని, మరోసారి అలాంటి కారణంతో మరణం జరగకుండా డాక్టర్, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గర్భిణీ స్త్రీ డెలివరీ తరువాతకూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో సిడిహెచ్‌యస్ డా.పాల్ రవికుమార్, డా.యుగంధర్ డిఐఓ, ఐసిడియస్ పిడి డా.శ్రీదేవి, ప్రభు త్వ సర్వజన ఆసుపత్రి డాక్టర్లు మత్తు మందు నిపుణు లు డా.నాగేంద్ర, చిన్నపిల్లల వైద్య నిపుణులు డా.శంకర్ నారా యణ, స్త్రీ వైద్య నిపు ణులు డాక్టర్ నిసార్ బేగం, డా.అ రుణ, డా.విజయ్‌కుమార్, అప్నా, యం. పిహెచ్‌ఈఓ లక్ష్మన్న, ఎంపిహెచ్‌యస్ హేమలత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

# సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు

## - నగరంలోని సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని జెఎన్‌టియు వద్ద వున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలో సిటీ స్కాన్, పారా మెడికల్ విభాగం, కంప్యూటర్ గది, వైద్యుల గది, కన్సోల్ గది, సిఎస్‌ఎస్‌డి, ప్రయోగశాల, రక్తనిధి, పరిపాలన విభాగం, అత్యవసర చికిత్స గది, కాత్‌ల్యాబ్, ఐసియు, కార్డియాలజీ విభాగం, నాడీ శస్త్ర చికిత్స విభాగం, ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్, సెమినార్ హాల్, మూత్ర వ్యాధుల శస్త్ర చికిత్స, జీర్ణకోశ శస్త్ర చికిత్స విభాగం, తదితర అన్ని విభాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రోగుల కుటుంబసభ్యులతో వైద్యసే వలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. వైద్యసేవలు బాగున్నాయా, తాగునీరు అందిస్తున్నారా, ఏమైనా సమస్యలు వున్నాయా అంటూ అడిగి తెలుసుకోగా వైద్యసేవలు బాగా అందిస్తున్నారని రోగులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన వైద్యసేవలను రోగులకు అందించాలని సూచించారు. రోగుల కుటుంబసభ్యులకు భోజనం ఏర్పాటు చేయాలన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది, నర్సిం గ్‌స్టాఫ్ ఖాళీలు వుంటే వారి నియామకానికి త్వరితగతిన చర్యలు తీసుకో వాలన్నారు. ఆసుపత్రికి అవసరమైన మౌళిక సదుపాయాలు త్వరగా వచ్చేం దుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్‌ను వేరు చేసేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వ జన వైద్యశాల సూపరిం డెంటెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, సూపర్‌స్పెషాలిటీ సూపరింటె ండెంట్ డాక్టర్ సుబ్రమణ్యం, అనస్థీషియా హెచ్‌ఓడి నవీన్, కార్డియాలజీ ఆర్‌ఎంఓ సుభాష్‌చంద్రబోస్, ఎంఎస్‌ఐడిసి ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్లు, రోగుల కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



వైద్యులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

# 14 నుండి అక్టోబర్ 1 వరకు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

ఈ నెల 14 నుండి అక్టోబర్ 1వతేదీ వరకు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినో ద్‌కుమార్ సంబంధిత అధికారు లను ఆదేశించారు. మంగళవారం అనం తపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాం పు కార్యాలయం నుండి స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాల నిర్వహ ణపై డిపిఓ, జెడ్‌పి సిఇఓ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ, మున్సిపల్ కమీషనర్లతో జిల్లా కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మినిస్ట్రీ ఆఫ్ పంచాయతీ రాజ్‌శాఖ వారి ఆదేశాల మేరకు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలను ఈ నెల 14 నుండి ప్రారంభిం చాలని 14 నుండి 17వతేదీ వరకు సన్నద్ధత కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇందులో భాగంగా ర్యాలీ, మారథాన్ రన్, వర్క్‌షాపులు, అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 17 నుండి సంపూర్ణ స్వచ్ఛత కార్యక్రమం కింద మున్సిపల్, గ్రామస్థాయిలో, స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలను మొదలుపె ట్టాలని, అన్ని చోట్లా శ్రమదానం కార్యక్ర మాలు చేపట్టాలన్నారు. ఈ విష యమై ఎంపిడిఓలు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇలు, సంబం ధిత అధికారులు గ్రామ స్థాయి సిబ్బందితో సమావేశాలు నిర్వహించాలని డిపిఓ, జెడ్ సిఇఓ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇలను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజల భాగ స్వామ్యం వుండాలన్నారు. ప్రభుత్వ భవనాలపై మంచి పెయింటింగ్స్ వేయి ంచాల న్నారు. సఫారీ కర్మచారు లకు సేఫ్టీ పరికరా లు అందిం చాలన్నారు. వర్షాలు రావడంతో క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్యం నిర్వహ ణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ విషయమై ఎంపిడిఓలు మానిటర్ చేయా లని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ప్రభాకర్‌రావు, జెడ్‌పి సిఇఓ ఓబులమ్మ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ ఎహసాన్‌బాష, నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ శ్రీహరి, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

# వరద ప్రభావిత ప్రాంత కష్టమర్లకు బజాజ్ అలియంజ్ సహాయం

అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల వరదలు ప్రజల జీవితా నికి, ఆస్తికి విస్తృత స్థాయి లో నష్టాన్ని కలిగించాయని, రెండు తెలుగు రాష్ట్రాల్లోని వరద ప్రభా వితం వల్ల నష్టపోయిన తమ వినియోగదారులకు బజాజ్ అలి యాంజ్ జనరల్ ఇన్సురెన్స్ సత్వర సహాయాన్ని అందించనున్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ మేరకు క్లిష్ట సమయాల్లో తన కష్టమర్లు తిరిగి కోలుకోవడానికి సకాలంలో, సమర్ధ వంతమైన క్లెయిమ్ సెటిల్‌మెంట్లను అందించి వారి పట్ల తమ నిబద్ధతను తెలుపుతున్నట్లు సంస్థ ప్రతినిధి చెప్పారు. ఈ క్లిష్టమైన సమయాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. ఈ విపత్తు వలన ప్రభావితమైన వారికి సాధ్యమైనంత సహకారాన్ని అందించడానికి కట్టుబడి ఉందన్నారు.

బజాజ్ తెలియజేయడంతోపాటు ఇన్సురెన్స్ పరిశ్రమ బజాజ్ అలియంజ్‌తోపాటు ఇన్సురెన్స్ పరిశ్రమ పౌరులకు, ప్రత్యేకించి సంక్షోభ సమయాల్లో సేవలు అందించడానికి అంకితం అయి ఉదన్నారు. కష్టమర్లకు సహాయం చేయడానికి, కంపెనీ వేగవంతమైన సమర్ధ వంతమైన మద్దతును అందించడానికి అనేక చర్యలను చేపట్టిందన్నారు. కష్ట మర్ ప్రశ్నలకు సమాధానాలు అందించడానికి ఒక ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయబడింద న్నారు. అవాంతరాలు లేకుండా క్లెయిమ్ల ప్రక్రియను వేగవంతం చేయ డానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయబడ్డాయన్నారు. కష్టమర్ సపోర్టు కోసం అత్యవసర టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ 1800 209 7072 ఏర్పాటు చేశామని, సులభమైన క్లెయిమ్ ప్రాసెసింగ్ సదుపాయాన్ని అందించేందుకు బజాజ్ అలియంజ్ తన కష్టమర్లకు షేర్ చేసిన ఎస్‌ఎంఎస్ అడ్వైజరీలో క్లెయిమ్ రిజిస్ట్రేషన్ లింకులు చేర్చబడ్డాయని చెప్పారు.

# వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

విజయవాడ వరద బాధితులకు మంగళవారం అంబాపురం గ్రామంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ బండారు నారాయణస్వామి చారిటబుల్ ట్రస్ట్ తరుపున నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె వరద బాధితుల ఇంటి వద్దకు వెళ్లి స్వయంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేస్తూ.. ప్రతి ఒక్కరూ ఇదే విధంగా తమకు తోచిన సాయం చేయాలని పిలుపునిచ్చారు.





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

# వైసీపీ నేత కుటుంబీకులపై టిడిపి వర్గీయుల దాడి

## - తమ పైనే దాడి చేశారని టిడిపి ప్రత్యారోపణ

హిందూపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

హిందూపురం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొల్లకుంట గ్రామంలో మంగళవారం సాయంత్రం ఘనకషణ చోటు చేసుకుంది, వైఎస్సార్ క ఆంగ్రెస్ పార్టీ హిందూపురం నియోజకవర్గం పోలింగ్ ఏజెంట్, పట్టణ జెసిఎస్ క న్వీనర్ శివశంకర్‌రెడ్బి ఇంటిపై టిడిపికి చెందిన మంజునాథ్, తదితరులు దాడులకు దిగారు. శివశంకర్‌రెడ్డి కుటుంఈకులపై విచక్షణా రహితంగా నడివీధిలో అందరూ చూస్తుండగా మూకుమ్మడిగా దాడి చేసి కొట్టడం రాజకీయ వర్గాలలో కలకలం సృష్టిస్తోంది. శివశంకర్‌రెడ్డి మేనమామ హనుమంతరెడ్డి, నాగభూషణంరెడ్డి, యశోదమ్మలకు తీవ్ర గాయాలయ్యాయి, వీరిని హిందూపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ దాడిలో గోవిందరెడ్డి, అలివేలమ్మ, భాగ్యమ్మ, వెంకటలక్ష్మమ్మ, వినుత కూడా గాయపడ్డారు. కాగా దాడి చేసిన వారు పోలీసులకు ఫిర్యాదు చేస్తూ తమపైనే వైసీపీ వారు దాడి చేశారని చెప్పడం హాస్యాస్పదం అన్న విమర్శలు వ్యక్తమౌతున్నాయి. వన్ టౌన్ సిఐ రాజగోపాల్‌నాయుడు ఘర్షణపై మాట్లాడుతూ సోమవారం గ్రామంలో గణేష్ నిమజ్జనం వేడుకల సందర్భంగా ఇరు పార్టీల కార్యకర్తల మధ్య వాగ్వాదం, స్వల్ప ఘర్షణ జరిగిందని చెప్పారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం రెండు వర్గాలు పరస్పరం దూషించుకున్నారన్నారు. ఈ సమయంలోనే ఘర్షణ జరిగిందని చెప్పారు. టిడిపికి చెందిన ప్రధాన నందితుడు మంజునాథ్‌తో పాటు ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు సిఐ చెప్పారు. ప్రశాంతతకు మారు పేరైన హిందూపురం ప్రాంతంలో ఈ తరహా రాజకీయ దాడులకు పాల్పడడం ఏంటని ప్రజల్లో అసహనం వ్యక్తమౌతోంది.



ఘర్షణ జరుగుతున్న దృశ్యం



ఘర్షణలో గాయపడిన వైసీపీ నాయకుడు